**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 10 డిసెంబర్, 2021.

**శ్రీయుత ధర్మాన కృష్ణదాస్ గారికి,**
**రెవెన్యూశాఖా మంత్రివర్యులు,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**అమరావతి.**

సిపిఐ(ఎం) కేంద్ర కమిటి సభ్యులు శ్రీ వి.శ్రీనివాసరావు రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ ధర్మాన కృష్ణదాస్ గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాము –జె.ప్రభాకర్.

**విషయం : గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కొరగల్లు, నిడమర్రు గ్రామాలలో చెరువు పోరంబోకు స్థలాల్లో దీర్ఘకాలంగా నివాసముంటున్న పేదలను తొలగించరాదని విజ్ఞప్తి...**

**అయ్యా!**

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కొరగల్లు, నిడమర్రు గ్రామాలలో చెరువు పోరంబోకు స్థలాల్లో దీర్ఘకాలంగా పేదలు నివాసముంటున్నారు. ఇటీవల విఆర్వో, విఆర్ఏ మరియు వలంటీర్లు వారి ఇళ్ళకు వచ్చి ఖాళీ చేయమని నోటీసులు ఇచ్చారు. కేవలం కరకట్ట సుందరీకరణ కోసమే పేదలను తొలగిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. అక్కడ నివాసముంటున్న పేదలు ఇచ్చిన అర్జీని ఇందువెంట మీకు జతచేస్తున్నాను. పేదలు తమ సొంత రెక్కల కష్టంతో ఇళ్ళు నిర్మించుకున్నారు. గతంలో వీరికి బి ఫారాలు కూడా ఇచ్చారు. సిసిరోడ్లు, సైడ్ డ్రెయినేజీలు, కుళాయిలు వేశారు. మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులిచ్చారు. కావున ఇళ్ళు తొలగించడాన్ని మీరు జోక్యం చేసుకొని తక్షణం ఆపాలని కోరుతున్నాను.

ఇట్లు
భవదీయుడు

**(వి.శ్రీనివాసరావు)**
**సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు**